క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా బంద్

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): పట్టణంలోని 33 కేవీ విద్యుత్ భవన్ అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ బిగింపు, ఫీడర్ బైఫర్కేషన్ కారణంగా ఆదివారం కరెంట్ బంద్ కానున్నట్లు ఏఈ భగవంతయ్య శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మహేశ్వరి టాకీస్, శ్రీనివాస కాలనీ, పద్మావతికాలనీ, మర్లు, టీచర్స్ కాలనీ, బీకే రెడ్డి ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరా ఉండదన్నారు.
గండీడ్: సల్కర్‌పేట్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శ్రీకాంత్ తెలిపారు. సబ్‌స్టేషన్లో మరమ్మతు కారణంగా మండల కేంద్రంతో పాటు అంచన్‌పల్లి, జంగంరెడ్డిపల్లి, రెడ్డిపల్లి , చెన్నాయిపల్లి, సల్కర్‌పేట్, రంగారెడ్డిపల్లి, పగిడ్యాల్, పరుగుల తండా, పంచాంగల్ తండా, తువ్వగడ్డ తండా, బల్సుర్‌గొండ, బల్సుర్‌గొండ తండా, కొండాపూర్, మన్సూర్‌పల్లి, మన్సూర్‌పల్లి తండా , చెన్నాయిపల్లి తండాల్లో ఉదయం పది గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

ఎస్టీజాబితా నుంచి తొలగిస్తే సహించం



మిడ్జిల్: గ్రామాలలో కలసి మెలసి జీవిస్తున్న గిరిజన ప్రజలలో చిచ్చుపెట్టేందుకు బీజేపీ ఎంపీ సోయం బాబురావు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం దారుణమని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు లక్ష్మణ్ అన్నారు. శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బంజారా లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. బాబురావుపై చర్యలు తీసుకోవాలని అన్నారు. నాయకులు తిరుపతి, శంకర్, శ్రీను,కుమార్, శాంతిబాయి, తదితరులు పాల్గొన్నారు.
భూత్పూర్: ఎంపీ సోయం బాబురావు లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని రెచ్చగొట్టేలా మాట్లాడటం తగదని నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు రాము రాథోడ్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయనకు పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగే నైతిక అర్హత లేదని అన్నారు. హరియానాయక్, శంకర్‌నాయక్, రవినాయక్ తదితరులు ఉన్నారు.

రైతులను ఆదుకోవాలని బహిరంగ లేఖ

జడ్చర్ల టౌన్: రాష్ట్రంలో వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతురాజ్యం వ్యవస్థాపక అధ్యక్షుడు యంబి బాలకృష్ణ ప్రభుత్వానికి, గవర్నర్‌కు శనివారం బహిరంగలేఖ రాశారు. పశుసంపద, ఆస్తులు, ఇళ్లు నష్టపోయారని పేర్కొన్నారు. రాఘవరెడ్డిపేట, టేకుమట్ల మధ్య ఇటీవలే నిర్మించిన బ్రిడ్జి నాసిరకంగా ఉండడంతో పూర్తిగా కొట్టుకుపోయిందని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇద్దరు సభ్యుల సస్పెన్షన్

జడ్చర్ల టౌన్: మండలంలోని చిన్న ఆదిరాలకి చెందిన దుబ్బబాలస్వామి, పాలె కృష్ణయ్యలను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు సీపీఎం మండల కార్యదర్శి జగన్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కమిటీ సూచన మేరకు చర్యలు తీసుకున్నామని, ఇకపై వారికి పార్టీతో సంబంధం లేదని వివరించారు.

ఎల్‌ఓసీ అందజేత

చిన్నచింతకుంట: గూడూర్‌కి చెందిన జాహిదా బేగం ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి శనివారం హైదరబాద్‌లో ఆమె కుటుంబసభ్యులకు అందజేశారు. సర్పంచ్ కాంతారావు తదితరులు ఉన్నారు.
బాలానగర్: పెద్దాయపల్లికి చెందిన మంజులకు రూ.70 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. ఈ మేరకు శనివారం వైస్ ఎంపీపీ వెంకటచారి, సర్పంచ్ శంకరప్ప బాధిత కుటుంబానికి అందజేశారు.

పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం

జడ్చర్ల: పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సి.లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం పలు కాలనీల్లో రూ.44 లక్షలతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా 9వ వార్డుకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. చైర్‌పర్సన్ లక్ష్మి, మార్కెట్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఆర్ఆర్ఆర్'కు దుస్తుల అందజేత

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక 23వ వార్డు పరిధిలోని దోబీవాడలో శనివారం రెడ్యూస్–రీయూజ్–రీసైకిల్ (ఆర్ఆర్ఆర్) పై ప్రజలకు మున్సిపల్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దాతలు మూడు పాత చీరలు, ఐదు టెక్స్ట్ బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఆర్ఆర్ సూపర్‌వైజర్ ఉమ, ఆర్పీ వాణితో పాటు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.





పాతపాలమూర్‌లో పీర్ల ఊరేగింపు



మిడ్జిల్‌లో నిప్పుల గుండం వేడుక



హన్వాడలో పీర్లను దర్శించుకొంటున్న భక్తులు



చౌడూర్‌లో..



రాజాపూర్ మండలం రాయపల్లిలో..

త్యాగానికి ప్రతీక మొహర్రం

స్టేషన్ మహబూబ్‌నగర్: హిందూ, ముస్లింల సమైక్యతకు, త్యాగానికి ప్రతీక అయిన మొహర్రం వేడుకలను షహదత్ రోజైన శనివారం ఆనందోత్సాహాల ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంతో పాటు పలు ప్రాంతాల్లో భారీ ఎత్తున పీర్ల ఊరేగింపు నిర్వహించారు. పాత పాలమూరు, వీరన్నపేట, టీడీగుట్ట, రామయ్యబౌలీ తదితర ప్రాంతాల్లో వేడుకలు చేపట్టారు. ముస్లింలు షర్బత్ (బెల్లం లేదా పాలతో చేసిన పానకం) పంపిణీ చేశారు.
జడ్చర్ల టౌన్: బాదేపల్లితో పాటు గంగాపురం, గొల్లపల్లి, ఉదండాపూర్, వల్లూరు, నసురుల్లాబాద్, అలూరు తదితరల గ్రామాల్లో మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు.
మహమ్మదాబాద్: మండల పరిధిలోని మహమ్మదాబాద్, వెంకటరెడ్డిపల్లి, ధార్మపూర్, షేక్‌పల్లి, మొకర్లాబాద్, నంచర్ల, గాధిర్యాల్ తదితర గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. పీర్లను ఎత్తుకుని ఆలాయ్ ఆడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.
మిడ్జిల్: మండల కేంద్రంతో పాటుగా వాడ్యాల్, బోయిన్‌పల్లి, మున్ననూర్, కొత్తూర్, రాణిపేట్, వెలుగోమ్ముల తదితర గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జడ్చర్ల రూరల్ సీఐ జములప్ప ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.
హన్వాడ: మండల కేంద్రంతో పాటు టంకర, వేపూర్, గొండ్యాల్, కొత్తపేట తదితర గ్రామాల్లో మొహర్రం ఉత్సవాలు నిర్వహించారు.
భూత్పూర్: మండలంలో వివిధ గ్రామాల్లో అలాయ్‌లు, కోలాటాల మధ్య మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు.
చిన్నచింతకుంట: మండలంలోని వివిధ గ్రామాల్లో పీర్ల ఊరేగింపు నిర్వహించారు.
రాజాపూర్: మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ మల్లేష్‌గౌడ్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



మిడ్జిల్‌లో జనసంద్రంగా మారిన సంతబజారు

బాలానగర్: మండల పరిధిలో భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు.
అడ్డాకుల: మూసాపేట, అడ్డాకుల మండలాల్లో శనివారం వేడుకలు నిర్వహించారు.
నవాబుపేట: మండలంలోని కూచూర్, చౌడూర్, రంగంపల్లి, కాకర్‌జాల్, కొల్లూర్, నవాబుపేట, మరికల్, యన్మన్‌గండ్ల, చాకలపల్లి గ్రామాల్లో పీర్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.



కప్పెటలో పీర్ల ఊరేగింపు



చిన్నచింతకుంటలో..



గంగాపురం గ్రామంలో పీర్ల ఊరేగింపు



ఇబ్రహీంనగర్‌లో..



బాదేపల్లి పాతబజార్‌లో పీర్ల ఊరేగింపు



గాధిర్యాల్‌లో..



బాలానగర్‌లో..



సంకలమద్దిలో..



పారుపల్లిలో..

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు



భగీరథకాలనీలో డ్రెయినేజీని పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణ పరిధిలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టడంతో లోతట్టు ప్రాంతాలైన భగీరథకాలనీ, రామయ్యబౌలి, బీకేరెడ్డికాలనీలోని ప్రజలకు వర్షాలతో వచ్చే ఇబ్బందులు తప్పాయని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం స్థానిక 22వ వార్డులో రూ.2.55 కోట్లతో చేపట్టే సీసీరోడ్లు, డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం భగీరథకాలనీ, బీకేరెడ్డికాలనీ, శేషాద్రినగర్, మైత్రీనగర్, కృష్ణానగర్, మధురానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు, లోతట్టు ప్రాంతాలను పరిశీలించి భగీరథకాలనీలో పార్కుతో పాటు ఇతర పనులకు మరో రూ.20 లక్షలను కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని హైదరాబాద్‌కు సమాంతరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, కమిషనర్ డి.ప్రదీప్‌కుమార్, కౌన్సిలర్లు రష్మిత, అంజాద్, ఆనంద్‌కుమార్‌గౌడ్, అనంతరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు ప్రశాంత్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): వివిధ అభివృద్ధి పనుల కోసం భూములు, ఇళ్లు కోల్పోయిన వారికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. శనివారం మంత్రి ఫాం హౌస్‌లో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హన్వాడ మండలం చిన్నదర్పల్లి గ్రామంలోని చిరుమల్‌కుంచ తండాకు చెందిన రాముకు మంజూరైన రూ.1.50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేశారు. బండ్లగేరికి చెందిన బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు ముజఫర్ మృతిచెందగా మృతదేహంపై పూల మాలలు ఉంచి నివాళులు అర్పించారు.

పండుగ సాయన్న చరిత్ర ఘనం



నవాబుపేటలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవాబుపేట: పండుగ సాయన్న జయంతి అధికారికంగా నిర్వహించేలా సీఎంకు వివరిస్తామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం మండలకేంద్రంలో ఆయన జయంతి వేడుకల్లో పాల్గని మాట్లాడారు. ఆయన చరిత్ర ఘనమైందని, అందరికీ ఆదర్శం అన్నారు. ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు లింగం, జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, ఎంపీపీ అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.
మహమ్మదాబాద్: మండల ముదిరాజ్ కమిటీ సభ్యుడు పుట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ వేణు, నీరటి యాదయ్య, నరేష్, రాములు. శ్రీనివాస్, చెన్నయ్య, రాఘవేందర్ పాల్గొన్నారు.
గండీడ్: మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం గౌరవాధ్యక్షుడు కొమిరె లక్ష్మయ్య, అధ్యక్షుడు



జడ్చర్లలో నివాళి అర్పిస్తున్న నాయకులు

బోయిని గోపాల్, ప్రధానకార్యదర్శి కేశవులు, పరిగి నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.
జడ్చర్ల టౌన్: మండలకేంద్రంలో ముదిరాజ్‌సంఘం నాయకులు పి.మురళి, రేణుక, సత్యం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే యం.చంద్రశేఖర్‌లు వేరువేరుగా నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



మహమ్మదాబాద్‌లో..



గండేడ్‌లో..

ఆర్థిక సాయం

అడ్డాకుల: మండల కేంద్రానికి చెందిన షాహిన్‌బేగం, దివ్యాంగుడైన బాలుడు కురుమూర్తిలకు చెరో రూ.2వేలు, అనారోగ్యంతో బాధపడుతున్న ఉప్పరి రాంచంద్రయ్య రూ.3వేల చొప్పున జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆర్థికసాయం అందజేయించారు. బీఆర్ఎస్ నాయకులు శనివారం బాధితుల ఇళ్లకు వెళ్లి నగదును అందజేశారు. మండల కోఆప్షన్ ఖాజాఘోరీ, బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు బాలరాజు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాహంగీర్, బుడ్డన్న తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జడ్చర్ల టౌన్: మండలంలోని కొండేడ్‌లో వాగుదాటుతూ మృతిచెందిన ఇద్దరు యువతుల కుటుంబాలను శనివారం మాజీ ఎమ్మెల్యే యం.చంద్రశేఖర్ పరామర్శించారు. స్వాతి, అనూషల తల్లిదండ్రులు నాగమ్మ, కేశవులు, మల్లమ్మ, యాదయ్యలతో మాట్లాడారు. రూ.10వేలు ఆర్థికసాయం చేశారు.

అంబులెన్సులో మహిళ ప్రసవం

గండేడ్: అంబులెన్స్‌లో మహిళ ప్రసవించిన ఘటన శనివారం చోటుచేసుకుంది. జక్లపల్లికి చెందిన చెన్నమ్మకు తెల్లవారుజామున పురిటి నొప్పులు రావడంతో ఆశవర్కర్‌ల సాయంతో 108కు ఫోన్ చేశారు. దీంతో గండేడ్‌లో అందుబాటులో లేకపోవడంతో కోస్గి అంబులెన్సును పంపించారు. వారికి దారి తెలియకపోవడంతో ఆశవర్కరు సరిత చీకట్లో జానంపల్లికి వెళ్లి అంబులెన్సును జక్లపల్లికి తీసుకెళ్లారు. చెన్నమ్మను అంబులెన్స్‌లో ఎక్కించుకొని ఆస్పత్రికి తీసుకెళ్తుండగా గండేడ్ సమీపానికి రాగానే నొప్పులు ఎక్కువ కావడంతో వాహనం ఆపారు. దీంతో చెన్నమ్మ అంబులెన్సులోనే ఆడబిడ్డకు జన్మనిచ్చారు. అనంతరం వారిద్దరిని గండేడ్ ఆరోగ్యకేంద్రానికి తరలించారు.

దళిత జర్నలిస్టులకు అండగా ఉంటాం

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): దళిత జర్నలిస్టులకు అండగా ఉంటామని టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక అరుంధతి భవనంలో దళిత జర్నలిస్టుల ఆత్మగౌరవ సభ నిర్వహించారు. కార్యక్రమంలో సుకుమార్, మహమ్మద్‌రఫీ, నర్సిములు, ఆనందం, డేవిడ్ పాల్గొన్నారు.

గుడిబండలో తాగునీటి ఎద్దడి

అడ్డాకుల: మండలంలోని గుడిబండలో తాగునీటి ఎద్దడి నెలకొంది. మూడు రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో గ్రామస్తులు తాగునీటికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గురువారం నుంచి నీళ్లు రాకపోవడంతో శనివారం స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు శకుంతల రెండు ట్యాంకర్లను ఏర్పాటు చేశారు. విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రదీప్‌ను వివరణ కోరగా ఎల్లూరు వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మతులు చేస్తున్నందున సరఫరా నిలిచిందని వివరించారు. శనివారం రాత్రి నుంచి నీరు వచ్చే అవకాశం ఉందన్నారు. కాగా పంచాయతీకి మోటార్లను సర్పంచ్ ఇతరులకు లీజుకు ఇవ్వడంతో భగీరథ నీరు రానప్పుడు తీవ్ర సమస్య ఏర్పడుతోందని ఎంపీటీసీ ఆరోపిస్తున్నారు.



గుడిబండలో ట్యాంకర్ వద్ద నీళ్లు పట్టుకుంటున్న మహిళలు

మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలి



మహబూబ్‌నగర్‌లో ధర్నా చేస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ రూరల్: మణిపూర్‌లో హింసను అరికట్టి శాంతియుత వాతావరణం నెలకొల్పాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం.కుర్మయ్య అన్నారు. ఘటనలను నిరసిస్తూ శనివారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. బీజేపీ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ప్రజల మధ్య చిచ్చు రేపుతోందన్నారు. పరిస్థితులను అదుపులో పెట్టలేని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు మాణిక్యంరాజు, పట్టణ అధ్యక్షుడు సత్యం, కార్యదర్శి ఆది విష్ణువర్ధన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.
అడ్డాకుల: మణిపూర్‌లో జరుగుతున్న హింసను అరికట్టాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బాలరాజు డిమాండ్ చేశారు. శనివారం అడ్డాకులలో నిరసన వ్యక్తం చేశారు. ప్రసాద్, జవరత్నం, మునగాల కాశీం, బాబు, తరుణ్, రాజు తదితరులు ఉన్నారు.

పేదలకు అండగా రెడ్డి సేవాసమితి



దేవరకద్ర: పేదలకు అండగా రెడ్డి సేవాసమితి కార్యక్రమాలు నిర్వహిస్తోందని జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి అన్నారు. శనివారం దేవరకద్రలో నియోజకవర్గ సమావేశంలో మాట్లాడారు. మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడానికి సహకరించాలని కోరారు. అదేవిధంగా ఎన్నికల ఇన్‌చార్జ్, జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, మల్లు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మండల, పట్టణ కమిటీల అధ్యక్షులను ఎన్నుకున్నారు. దేవరకద్ర నియోజకవర్గ అధ్యక్షుడిగా కొండ శ్రీనివాస్‌రెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడిగా పి.జగన్మోహన్‌రెడ్డి, పట్టణ కమిటీ అధ్యక్షుడిగా బండహన్మిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా నాయకులు సుధాకర్‌రెడ్డి, నాగార్జున రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, అజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

దేవరకద్ర: సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని గ్రామ పంచాయతీ కార్మికులు హెచ్చరించారు. శనివారం 24వ రోజు సమ్మెలో భాగంగా దేవరకద్ర మండల పరిషత్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా నిర్వహించి నినాదాలు చేశారు. తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా కార్యదర్శి సాంబశివుడు, నాయకులు వెంకట్రాములు, ఆశన్న బుగ్గన్న, అంజనేయులు, వెంకటయ్య, ఏసు, బాలరాజు, స్వాతి, లక్ష్మీ, నాగమ్మ పాల్గొన్నారు.
హన్వాడ: సమస్యల సాధన కోసం పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. శనివారం నాటితో 24వ రోజుకు చేరిన పంచాయతీ కార్మికులు సమ్మెను మొహర్రం పండగ రోజు కూడా కొనసాగించి నిరసన వ్యక్తం చేశారు. దర్పల్లి బాలకిష్టయ్య, రంగయ్య, రాములు, పుల్ల మ్మ, బుచ్చమ్మ, బాలమ్మ, లక్ష్మమ్మ, అంనంతమ్మ పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

గండేడ్: విద్యుత్‌ప్రమాదంలో ఓ యువకుడు త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే జాతీయ రహదారి విస్తరణ నేపథ్యంలో రోడ్డు పక్కన కొత్త విద్యుత్ లైను వేస్తున్నారు. ఈ క్రమంలో శనివారం జానంపల్లి సమీపంలో పనులు చేపట్టారు. జంపర్ తొలగించి సిబ్బంది పనులు చేపట్టారు. కాగా సాయంత్రం వేళలో వైరు సరిచేసేందుకు మొక్లేసూర్ అనే యువకుడు స్తంభం ఎక్కాడు. అయితే పైన వెన్నాచేడ్ టౌన్ లైన్ క్రాసింగ్ ఉండడంతో అతడి భుజం పైనున్న వైరుకి తగిలింది. వెంటనే లైను ట్రిప్పయ్యింది. దీంతో మొక్లెసూర్‌కు భుజం, వీపు, కడుపు భాగాలకు గాయాలయ్యాయి. వెంటనే మిగతా సిబ్బంది అతడిని చికిత్స నిమిత్తం కోస్గికి తరలించారు. ప్రస్తుతం పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇళ్లు



టార్పాలీన్‌లను అందజేస్తున్న మధుసూదన్‌రెడ్డి

చిన్నచింతకుంట: కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇళ్లు ఇచ్చారని పార్టీ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఏదులాపురంలో వర్షానికి కూలిన ఇళ్లను పరిశీలించారు. బాధితులకు ఆర్థికసాయంతో పాటు టార్పాలీన్లను అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందించడంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పేదలందరికీ ఇళ్లు అందుతాయని పేర్కొన్నారు. యూత్ అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, జాకీర్ ఉన్నారు.